క్లుప్తంగా

చెకుముకి పరీక్షలో ప్రతిభ



జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన ఓడలరేవు విద్యార్థులు

అల్లవరం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అల్లవరం హైస్కూల్లో గురువారం నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పరీక్షల్లో ఓడలరేవు ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.ఇషిత, కృపానిషి, గాయత్రి ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపియ్యారని వేదిక కన్వీనర్ బొక్కా శివశంకర్ తెలిపారు. ద్వితీయ స్థానంలో కొమరగిరిపట్నం, మూడో స్థానంలో అల్లవరం హైస్కూల్ విద్యార్థులు నిలిచారన్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్, పాఠశాల హెచ్ఎం నైనాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అమలాపురం టౌన్: చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక (జేవీవీ) గురువారం నిర్వహించింది. అమలాపురం పట్టణ, రూరల్ మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎంపికైన 48 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లు రాశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.విజయ కుమారి టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. అమలాపురం అర్బన్ పాఠశాలల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ద్వితీయ, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తృతీయ బహుమతుల్ని గెలుచుకున్నాయి. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఈఆర్ సుబ్రహ్మణం, ఎం.వెంకటేశ్వరరావు, బీఎస్ వెంకటేశ్వరరావు, ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

వలంటీర్లకు ప్రతి నెలా అదనంగా రూ.750



సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: ఇంటింటికీ రేషన్ సరకులు పంపిణీ చేయించినందుకు గాను వచ్చే నెల 1 నుంచి వలంటీర్లకు ప్రతి నెలా అదనంగా రూ.750 ఇవ్వడానికి ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఎంపీడీఓ కృష్ణమోహన్ గురువారం తెలిపారు. ప్రతి నెల 17న అందుబాటులో లేని లబ్ధిదారులు సచివాలయం వద్ద రేషన్ సరకులు తీసుకునే అవకాశం ఉందన్నారు. వలంటీర్లు అందరూ కొత్తగా అప్‌డేట్ అయిన పీడీఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివప్రసాద్, కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ, వీఆర్ఓ కాసుబాబు పాల్గొన్నారు.

కళ్లజోళ్ల అందజేత

అల్లవరం: బోడసకుర్రు పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కళ్ల జోళ్లు అవసరమని గుర్తించిన 17 మందికి సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి గురువారం వాటిని అందజేశారు. కార్యక్రమంలో విలేజ్ హెల్త్ ఆఫీసర్ రాపాక సౌమ్య, ఏఎన్ఎం అమరావతి, బ్రహ్మానందం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


ఇంటర్మీడియెట్ అధ్యయన తరగతుల తనిఖీ



జూనియర్ కళాశాలలో అధ్యయన తరగతులను తనిఖీ చేస్తున్న డీఐఈవో సత్యనారాయణరెడ్డి

అమలాపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ అధ్యయన తరగతులను జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ అధికారి(డీఐఈవో) ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజూ ఉదయం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కవల కోటిలింగం డీఐఈవోకు వివరించారు. బాగా చదువుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభావంతులకు అందజేస్తున్న నగదు ప్రోత్సాహకాలను అందుకోవాలని డీఐఈవో సత్యనారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు.

సంయుక్త కార్యదర్శిగా తోలేటి



తోలేటి రామ్‌కుమార్

ఉప్పలగుప్తం: డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శిగా ఉప్పలగుప్తం గ్రామానికి చెందిన తోలేటి రామ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి గురువారం నియామక పత్రం అందిందని రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు నాయకులు రామ్‌కుమార్‌ను అభినందించారు.



ముమ్మిడివరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పొన్నాడకు కేక్ తినిపిస్తున్న వృద్ధురాలు



సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఇజ్రాయిల్



కాట్రేనికోనలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు



గొల్లవిల్లిలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

జగన్‌తోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్
- వాడవాడలా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఇంటింటికీ సంక్షేమ పథకాల పరంపర కొనసాగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జగన్ పుట్టినరోజు వేడుకలను దివ్యాంగుల దినోత్సవంగా నిర్వహించారు. మంత్రి విశ్వరూప్ కేక్ కట్ చేసి తానే స్వయంగా దివ్యాంగులకు తినిపించారు. ఈ సందర్భంగా దివ్యాంగులను మంత్రి సత్కరించారు. అనంతరం మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, చెల్లుబోయిన శ్రీనివాస్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు తోరం గౌతమ్ రాజ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గడియారం స్తంభం సెంటరులో జరిగిన వేడుకలకు మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావులు హాజరై దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

ముమ్మిడివరం: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువు వద్ద గల మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే పొన్నాడ కేక్ కట్ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావు, కాశీ బాలమునికుమారి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెయ్యల చిట్టిబాబు, పెన్మత్స చిట్టిరాజు, నడింపల్లి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు జగతా పద్మనాభం, నల్లా నరసింహమూర్తి, బొంతు సత్యశ్రీనివాస్, ఐ.పోలవరం ఎంపీపీ మిరియాం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు



టి.కొత్తపల్లిలో చిన్నారితో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్

అల్లవరం: స్థానిక హైస్కూల్ సెంటర్లో అభివృద్ధి, సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అభిమానులు ఏర్పాటుచేసిన కేక్‌ని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ కట్ చేశారు. గోడిలంక సెంటర్లో సీఎం జగన్ చిత్రపటానికి ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ క్షీరాభిషేకం చేశారు. అనంతరం గోడిలోని తన నివాసంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీలు వడ్డి గంగ, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, ముత్యాల రామకృష్ణ, జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకటరావు, బీసీ సెల్ అధ్యక్షులు యల్లమిల్లి బోసు, సర్పంచ్ బొమ్ము బాలవేణి, ఎంపీటీసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరు, పెనుమల్లె, లక్ష్మివాడ, బంటుమిల్లి, ఉప్పూడి, కాట్రేనికోనల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాట్రేనికోనలో పల్లంకుర్రు, కాట్రేనికోన, కందికుప్ప సర్పంచులు నాతి అలివేణి, గంటి వెంకట సుధాకర్, చల్లగల వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాలెపు ధర్మారావు, నడింపల్లి సూరిబాబు, నల్లా నరసింహమూర్తి, కాశి హనుమంతరావు, నాతి సత్యనారాయణ, అలివేణి, ఏడిది సుబ్బు తదితరులు ఉన్నారు.

ఉప్పలగుప్తం: మండల పరిధిని గొల్లవిల్లిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసేలా ప్రతీఒక్కరూ కృషి చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌లు జొన్నాడ శ్రీదుర్గ, కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామ చంద్రరావు, పెయ్యిల రాజ్‌కుమార్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, వైఎస్సార్ హార్టీకల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ చప్పిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: స్థానిక చెరువుగట్టు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్ పాల్గొని సీఎం జగన్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి అందరికీ పంచారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవింకుమార్, రాయుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సామాజిక ఆస్పత్రిలో పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండల సచివాలయాల కన్వీనర్ దున్నా శ్రీకాంత్, రెడ్డి రెడ్డిబాబు, కొపనాతి నాగరాజు, వెంటపల్లి నూకరాజు, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పత్తిగొందిలో ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్‌లు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కాకినాడ శ్రీయువసేన నేతృత్వంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 60 మంది యువకులు రక్తదానం చేశారు.

ఐ.పోలవరం: మండలంలో టి.కొత్తపల్లిలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ కేక్‌ను ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి సచివాలయం వద్ద రూ.2.70 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న రహదారి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమ సారథిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్తరాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు, సర్పంచ్ కుమారి పండు నళిని, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, ఢిల్లీ నారాయణ, వడ్డి గౌతమ్, దొమ్మేటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పాతయింజరంలో ఎంపీపీ మోర్తరాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజుల ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి.

అమలాపురం రూరల్: వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, సర్పంచ్‌లు గంగుమళ్ల ఏసుబాబు, చెల్లుబోయిన నాని, దాసరి అరుణ తదితరులు పాల్గొన్నారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా బండారులంకలో వైఎస్సార్ సీపీ కోనసీమ జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు కాలెపు నాగ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి పేదలకు వస్త్రాలు, అన్నదానం చేశారు.

ఐ.పోలవరం: ముమ్మిడివరంలో ఈ నెల 29న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. గురువారం టి.కొత్తపల్లిలో వైఎస్సార్ సీపీ మండల పార్టీ సమావేశం కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బస్సు యాత్ర ముమ్మిడివరం మహిపాల చెరువు వద్ద నుంచి ప్రారంభమై ఎయిమ్స్ కాలేజీ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్తరాణి మిరియంజ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, ఢిల్లీ నారాయణ, కాటం సత్తిరాజు, మెండా వెకన్నబాబు, ఏలూరి ఆదినారాయణ, సఖిలే వెంకటేశ్వరరావు, పెన్మత్స వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక గడియారం స్తంభం వద్ద గురువారం సాయంత్రం సీనియర్ బాడీ బిల్డర్ మాచిరాజు త్రినాథశర్మ, అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి పిల్లి వందనలకు క్రీడా పురస్కారాలు అందజేసి సత్కరించారు.



తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్‌లో సీఎం జగన్ బర్త్‌డే కేకును కట్ చేస్తున్న నేతలు



ఐ.పోలవరంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



బండారులంకలో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న కాలెపు నాగశ్రీనివాసరావు



పత్తిగొందిలో రక్తదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

జగనన్నతోనే సంక్షేమ పాలన

- సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలి
- పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

ముమ్మిడివరం: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని, ఆయన్ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని టీటీడీ పాలక వర్గ సభ్యుడు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. ముమ్మిడివరం పార్టీ కార్యాలయంలో గురువారం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన నగర పంచాయతీ, మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 29న నియోజకవర్గంలో జరిగే సంకల్ప బస్సు యాత్రను అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మహిపాల చెరువు నుంచి వేలాది మంది కార్యకర్తలు బైక్ ర్యాలీతో స్థానిక ఎయిమ్స్ కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన సభా ప్రాంగణానికి రావాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతీఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు కుడిపూడి శంకరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెయ్యల చిట్టిబాబు, పెన్మత్స చిట్టిరాజు, కాశీ బాలమునికుమారి, ముమ్మిడివరం, కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షులు జగతా పద్మనాభం, నల్లా నరసింహమూర్తి, బొంతు సత్యశ్రీనివాస్, కాశీ రామకృష్ణ, మిరియాం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అమలాపురం రూరల్: క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా గురువారం రాత్రి స్థానిక అంబేడ్కర్ భవన్‌లో మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ తేనీటి విందును క్రైస్తవ మత పెద్దలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి బి.నారాయణ, కమిటీ మెంబర్ బిషప్ జల్లి, జార్జి పాఫస్, కారల్ డేవిడ్ కోమానపల్లి, బిషప్ ఎం.శామ్యూల్, పాస్టర్ ఎం.యెహోషువ పాల్గొన్నారు.

యానాం: స్థానిక న్యూబస్టాండ్ మున్సిపల్ ఓపెన్ ఇండోర్ స్టేడియంలో గురువారం యూత్ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. వేడుకలకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కరుణ, ప్రేమ, శాంతి మార్గాలను సూచించిన క్రీస్తు మార్గంలో వెళుతూ అందరినీ గౌరవిస్తూ ముందుకు సాగాలన్నారు. వేడుకల్లో శామ్యూల్ కర్మోజి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో తాళ్లరేవు జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్‌సాగర్, ఐ.పోలవరం జెడ్పీటీసీ సభ్యులు ముదునూరి సతీష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయం



విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు సంపదరావు తదితరులు

ఉప్పలగుప్తం: విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. మండల పరిధిలోని గొల్లవిల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో కె.కిరణ్‌బాబు, ఎంఈవో-2 సత్తి సత్యకృష్ణ, సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, ఎంపీటీసీ సభ్యులు దోనిపాటి బాలమ్మ, ఏఎంసీ డైరెక్టర్ చప్పిడి దుర్గారావు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో దశలవారీగా అభివృద్ధి

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి విశ్వరూప్
- వివిధ అభివృద్ధి పనుల ప్రారంభం

అమలాపురం టౌన్: జిల్లా కేంద్రం అయ్యాక అమలాపురం పట్టణాన్ని దశల వారీగా అభివృద్ధి పరంగా అగ్రభాగాన నిలబెడుతున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గురువారం అమలాపురం మున్సిపాలిటీలో రూ.4.60 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కౌన్సిలర్లతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తొలుత స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఐడీఎస్ఎంటీ నిధులు రూ.3.20 కోట్లతో నిర్మించనున్న సోషల్, కల్చరల్ ఇనిస్టిట్యూట్ బిల్డింగ్(షాపింగ్ కాంప్లెక్స్)కు శంకుస్థాపన చేశారు. అనంతరం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.85 లక్షలతో స్థానిక డంపింగ్ యార్డ్, శ్మశానానికి నిర్మించిన సీసీ రోడ్డును, స్థానిక గోపాలకృష్ణ వీధిలో 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులు రూ.27.74 లక్షలతో నిర్మించిన సీసీని రోడ్డును ప్రారంభించారు. చమురు సంస్థల సీఎస్ఆర్ నిధులు రూ.20 లక్షలతో స్థానిక భూపయ్య అగ్రహారంలోని అంధుల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానిక వడ్లమానివారి వీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, కౌన్సిలర్లు యండమూరి గంగ, చిత్రపు రామకృష్ణ, చిట్టూరి పెదబాబు, కట్టోజు సన్నయ్యదాసు, బండారు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



షాపింగ్ కాంప్లెక్స్‌కు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్ తదితరులు



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

ఆర్అండ్‌బీ రోడ్డుకి శంకుస్థాపన

అల్లవరం: మండలంలోని ప్రధాన రహదారులన్నీ ఆధునీకరించామని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. తూర్పులంక-మొగళ్ళమూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారి నిర్మాణానికి మంత్రి విశ్వరూప్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని ప్రధాన రహదారులు పేరూరు నుంచి బెండమూర్లంక వరకు రోడ్డుని విస్తరించి ఆధునీకరించామని, గుడ్డివానిచింత నుంచి సామంతకుర్రు వరకు రోడ్డు నిర్మాణంలో ఉందన్నారు. తూర్పులంక నుంచి మొగళ్లమూరు వరకు ఆర్అండ్‌బీ నిధులు రూ. 1.30 కోట్లతో నిర్మించనున్నామని చెప్పారు. వచ్చే నెల వలంటీర్లకు రూ.750 జీతం పెంచుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, సర్పంచ్ కడలి గంగాచలం, సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మి, బర్రే సీతారత్నం, దాకారపు చిరంజీవి, ఎస్‌వీవీ సత్యనారాయణరాజు, ఎంపీటీసీలు మౌనిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శర్మ ప్రదర్శనకు ప్రథమ స్థానం

అమలాపురం టౌన్: మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో స్థానిక బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కేవీఎస్ఎస్ఎం సుబ్బరాయశర్మ రూపొందించిన ప్రదర్శనకు ప్రథమ స్థానం లభించింది. బుధవారం మండల స్థాయిలో 16 ఉన్నత పాఠశాలలకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.

మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న శర్మకు డీఈవో ఎం.కమలకుమారి చేతుల మీదుగా బహుమతి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజరాజేశ్వరి, గణితావధాని డాక్టర్ టీఎస్‌వీఎస్ సూర్యనారాయణమూర్తి, ఉపాధ్యాయులు గురువారం ఆయనను అభినందించి సత్కరించారు.

విశేష అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు



విశేష అలంకరణలో వేంకటేశ్వరస్వామి

యానాం: స్థానిక శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు పెద్దింటి నర్సింహాచార్యులు, పెద్దింటి లక్ష్మణాచార్యులు, పెద్దింటి రఘురామ్ వినోద్ స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు చేశారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

అమలాపురం రూరల్: చేనేత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని కోనసీమ జిల్లా వైసీపీ చేనేత విభాగం అధ్యక్షుడు కాలెపు నాగశ్రీనివాసరావు అన్నారు. బండారులంక కాలెపు భీమేశ్వర సిద్ధాంతి స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చేనేత కార్మిక కుటుంబాలకు ఏడాదికి రూ.24 వేల చొప్పున అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కు చేనేత కార్మికులంతా అండగా నిలిచి విజయాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షుడు చందన శంకరరావు, పీఏసీఎస్ చైర్మన్ పెదపూడి బాబురావు పాల్గొన్నారు.